విద్యుత్ చార్జీల పెంపుతో అన్ని వర్గాలు అవస్థలు

సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచడమే కాకుండా వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ విమర్శించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో గల సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. చత్తీస్‌గడ్, రాజస్థాన్లో 7,900 మీటర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 35 వేలకు పైబడి కొనుగోలు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపు వల్ల నిత్యావసర ధరలు ఇప్పటికే ఆకాశాన్ని అంటాయన్నారు. విద్యుత్ సరఫరా లోటువల్ల పారిశ్రామిక వేత్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పరిశ్రమలు మూసి వేయడం వల్ల అనేక వేలమంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు, రెడ్డిపల్లి అప్పలరాజు, సుబ్బలక్ష్మి, స్థానిక నాయకులు మాధవరావు, భద్రం, నాగరాజు, సత్తిబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి, వేమల కన్నబాబు, జి.దేవుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కాంప్లెక్స్ స్థానంలో పెట్రోల్ బంక్ నిర్మాణం తగదు

సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - మధురవాడ: మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన సముదాయాన్ని 2007లో నూతనంగా నిర్మించామని ఇప్పుడు ఆ భవనం కూల్చి ఆ స్థానంలో పెట్రోల్ బంక్ నిర్మిస్తామనడం దుర్మార్గమని ఆ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు అన్నారు. గురువారం సహకార అధికారులు వచ్చి దీనికి సంబంధించి కొలతలు తీసుకొని వెళ్ళారని ఇది పూర్తిగా సహకార స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. శుక్రవారం మధురవాడ సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పైడిరాజు మాట్లాడుతూ 2007లో ఈ వాణిజ్య సముదాయం నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేసారని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని, అభివృద్ధి పథంలో ఉన్న పీఏసీఎస్‌ని క్రెడిట్ సొసైటీగా మార్చి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ అంశం స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు, సీపీఐ నాయకులు కొల్లి మేఘారావు, పెంటపల్లి కాంతమ్మ, వి.సత్యనారాయణ, ఎండి బేగం, జి.వేళంగినిరావు, ఎంఎస్ పాత్రుడు, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

వైవీ సుబ్బారెడ్డికి వీఏడబ్ల్యూజేహెచ్ఎస్ సభ్యుల వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల్ని కేటాయించాలని కోరుతూ 'విశాఖ అక్రిడియేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ' (వీఏడబ్ల్యూహెచ్ఎస్) సభ్యులు వైసీపీ రీజనల్ కో - ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సొసైటీ అధ్యక్షులు బి.రవి కాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్ సారథ్యంలో పలువురు మీడియా ప్రతినిధులు సర్క్యూట్ హౌస్‌లో వైవీని కలిసి సమస్యను వివరించారు. 2006 నుంచి 2023 వరకూ ఉన్న అక్రిడియేటెడ్ జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలివ్వాలని కోరారు. సుమారు 18ఏళ్లగా విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయింపు జరగలేదని వివరించారు. సొసైటీ ప్రతినిధుల డిమాండ్‌పై వైవీ సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయింపు జరుగుతుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ విషయంలో సానుకూలంగా ఉన్నారని తెలిపారు. వైవీని కలిసిన వారిలో సొసైటీ గౌరవాధ్యక్షులు జి.జనార్ధనరావు, సలహాదారు వి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ, కె.పరశురాం, సహాయ కార్యదర్శులు ఎస్.అనూరాధ, ఎం.చిట్టిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.రవికుమార్, పీఏ రావు, సీనియర్ జర్నలిస్టు కీర్తన్, ఎస్‌కేబీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కుల పరిరక్షణకు కృషి

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కులను పరిరక్షించి, గిరిజనులకు సత్వర న్యాయం చేయడానికి జాతీయ ఎస్టీ కమిషన్ ఏర్పడిందని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గిరిజన సంఘాల నేతలతో సమావేశమై మాట్లాడారు. దేశంలో ఎన్నో రకాల కేసులు ఉన్నాయన్నారు. కేసులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖ రూ.183 కోట్లతో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లడుతూ నిజమైన ఫిర్యాదులు వస్తే తప్పకుండా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్, అల్లూరి సీతా రామరాజు జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు నీల కంఠం, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ వి.అభిషేక్, అదనపు ఎస్పీ పి.అనిల్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామానాయుడు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నిర్వహించ తలపెట్టిన పాద యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం ఉదయం ఎం.కో దూరు చేరుకున్న ఆయనను తెలుగు రైతు నాయకుడు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి ఇంటి వద్ద పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు రామానాయుడు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో ఎం.కోడూరులో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకి ఎమర్జెన్సీని కల్పించే విధంగా ప్రజాస్వామ్యంలో చీకటి రోజులు కనివిస్తు న్నాయన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి బాగుండాలని ఆయన క్షేమంగా విడుదల కావాలని దేవుని మొక్కుకునేందుకు వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.

పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి

కలెక్టర్ డా. మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజక వర్గాలకు చెందిన ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1945 పోలింగ్ కేంద్రాలకి అదనంగా 27 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 212 పోలింగ్ కేంద్రాలలో లొకేషన్ మార్పిడి, 157 కేంద్రాలలో పేరు మార్పులు, 31 కేంద్రాల తొలగింపు చేసినట్లు తెలిపారు. రేషనలైజేషన్ ప్రక్రియ తరువాత మొత్తం 1941 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 17న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీవోపీఆర్డీగా అర్జున్‌రావు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: దుంబ్రిగూడ మండల వీవోపీఆర్డీగా కె.అర్జున్‌రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలోని అల్లూరి జిల్లా (డిపిఓ) జిల్లా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తుండేవారు. ఇటీవల పదోన్నతితో ఇక్కడి మండలంలో వీవోపీఆర్డీ బాధ్యతలు చేపట్టారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - అనంతగిరి: పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని కోనాపురం సర్పంచ్ గుబాయ్ అప్పలమ్మ తెలిపారు. కరాయిగూడ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మహా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రసవం జరిగిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు త్రాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్, అనంతగిరి మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి దుబాయ్ డుంబు, అంగన్వాడి టీచర్ అరుణ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - భీమిలి: తాళ్లవలస పంచాయతీ ఎంపీపీ పాఠశాలలో పిల్లలకు విశాఖ ఐ హాస్పటల్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్య కమిటీ చైర్మన్ బోని ఈశ్వర్ కుమార్ హాజరై 72 మంది పిల్లలకు కంటి పరీక్షలు చేశారు. ఎవరికైనా ఎటువంటి కంటి సమస్య ఉన్నా మెరుగైన వైద్యం ఉచితంగా విశాఖ ఐ హాస్పిటల్‌లో చేస్తామని డాక్టర్ సిఎస్ వంశీకృష్ణ తెలిపారు. ఈశ్వర్ కుమార్ మాట్లా డుతూ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్ష నిర్వహించిన డాక్టర్ సిఎస్ వంశీకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిండుగొట్టు అప్పారావు, ఉపాధ్యా యనిలు ఎస్ఎస్ రాణి, పి.అనూష పాల్గొన్నారు.

24 వరకు మొబైల్ ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఎక్సాన్ మొబిల్ ఇనాగ్యురల్ మోటో జీ పీ భారత్‌కు టర్బో పవరింగ్ అందిస్తుంది. బుద్ధ ఇంటర్నేషనల్ సర్క్యూట్ 2023 గ్రాంజ్ పిక్స్ ఇండియాను సెప్టెంబర్ 22 నుండి 24 వరకు జరుపుతుంది. వీరు రెడ్ బుల్ కెటిఎం ఫ్యాక్టరీ రేసింగ్ టీమ్‌తో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఏర్పరచింది. ఎక్సాన్మొబిల్ రెడ్‌బుల్ కెటిఎం ఫ్యాక్టరీ రేసింగ్ టీమ్ వారి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఇద్దరు అడ్రినలిన్పంపింగ్ రైడర్స్ - ఆస్ట్రేలియన్ జాక్ మిల్లర్ ఇంకా సౌత్ ఆఫ్రికన్ బ్రాడ్ బిండర్‌లకు మద్దతు ఇస్తూ సెలబ్రేట్ చేస్తున్నది. అంతర్జాతీయ సర్క్యూట్లలో వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించాక వీరిరువురూ వారి కెటిఎం ఆర్ సీ 16 బైకుల పూర్తి స్థాయి సామర్థ్యాలను చూపించబోతున్నారు. ఈ ఇద్దరు రైడర్లు వారి గ్రాండ్ పిక్స్ బైకులతో అలాగే మొబిల్ అందించిన విశ్వాసంతో మరింత సమర్థవంతంగా వారి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తారు.

ఎన్నాళ్లీ డోలీ మోత

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ కిమ్మాలమామిడి గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక డోలీ మోత ద్వారా గర్భిణీని ఆసుపత్రికి తరలించారు. డోలీ ద్వారా 2 కిలోమీటర్లు దూరం మోసుకొని ప్రధాన రహదారికి తీసుకొని వచ్చి ఓ ప్రైవేటు ఆటో సహాయంతో మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తరలించారు. కుటుంబ సభ్యులు 108 వాహనమును ఫోన్ చేస్తే అందుబాటులో లేకపోవడంతో అర్ధరాత్రి వేళ ప్రైవేటు ఆటోను ఆశ్రయించి నిండు గర్భిణి శైలజను ఆసుపత్రికి తరలించే పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా కి మ్మల మామిడి గ్రామానికి చెందిన పెటియా రామ్‌దాస్ మాట్లాడుతూ రహదారి సౌకర్యం కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు స్పందించి కిమ్మలమామిడికి ప్రధాన రహదారి నుండి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

గీతంతో అరవిందో ఫార్మా ఎంఓయూ

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఔషధ పరిశ్రమ అరవిందో ఫార్మా లిమిటెడ్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు ప్రత్యేక మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ కార్యక్రమాలను (ఎమ్‌డిపి) నిర్వహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

అరవిందో ఫార్మా సీనియర్ ఉపాధ్యక్షుడు (మానవ వనరుల విభాగం) యు.ఎన్.బి.రాజు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావులు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్‌తరన్‌దాస్‌ల సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో గీతం కన్సల్టెన్సీ మరియు కొలాబరేషన్స్ డిప్యూటీ డైరక్టర్ సోంభట్‌శాస్త్రి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్‌లు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జి.శ్రీలలిత, అరవిందో ఫార్మా జనరల్ మేనేజర్ సుహస్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

జనసేన నాయడు సాయిబాబా

విశాలాంధ్ర - అరకులోయ: జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి కచ్చితంగా కట్టుబడి ఉంటామని అరకు నియోజవర్గం జనసేన పార్టీ నాయకుడు మాజీ ఎంపీటీసీ దురియా సాయిబాబా శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల పట్ల దాష్టిక పాలన వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ విఫలమైందన్నారు. జగన్ రెడ్డి పరిపాలిస్తున్న రాక్షస పాలనను అంతం చేసి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని పద్మనాభరాజుపేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో గురు భవాని జెర్రిపోతుల నానాజీ మంత్రోచ్చరణ నడుమ అమ్మవారికి ఘనంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పద్మనాభరాజుపేట, బయ్య వరం ఉభ య గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివెళ్లి ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. వైసీపీ సీనియర్ నేత గొన్నాబత్తుల శివ, జెర్రిపోతుల వెంకట్, బదిరెడ్డి శంకర్, మొగ్గా బుజ్జి, మొల్లి అప్పారావు, కలిగట్ల నానాజీ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు.

సుజనకోటలో అన్నసమారాధన

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో గల సుజనకోట పంచాయతీ కేంద్రంలో శ్రీ శ్రీ సిద్ధి వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సుజనుకోట పంచాయతీ కేంద్రంలో సుమారు 1000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు కొమ్ము దామోదరం, తలారి అజయ్‌లు తెలిపారు. గ్రామస్తులు అంబిడి కోటేశ్వరరావు, చైతన్య, తలారి భాస్కరావు, తలారి సిద్దేశ్వరరావు, లైన్ మన్ అన్నసంతర్పణకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మండి మనోజ్, కూడా శ్యామ్, అంబిడి దీపక్, మండి శివశంకర వరప్రసాద్, గ్రామస్తులు మండి నాగేశ్వరరావు (పంతులు), సదానందం, ధర్మారావు, ఉమా మహేశ్వరరావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు దివ్య ఎంపిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన విశాఖపట్నంలో జరిగిన అండర్ -17 బాలికల బాస్కెట్ బాల్ పోటీల్లో స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థకు చెందిన పి.దివ్య అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. దివ్యను విద్యాసంస్థల అధినేతలు సీహెచ్‌వికె నరసింహారావు, సీహెచ్ విజయ ప్రకాష్, ప్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి, తదితరులు అభినందించారు.

జగనన్న చెబుదాంకి విశేష స్పందన

విశాలాంధ్ర - గొలుగొండ: మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి పున: నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను రిజిస్ట్రేషన్ చేసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జేసీ జాహ్నవి, ఆర్డీఓ ఎం.జైరామ్, గోల్కొండ తహశీల్దార్ ఆనంద్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఏపీటీఎఫ్ మాడుగుల మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. కింతలి, జాలంపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాల ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ సభ్యులుగా చేర్పించారు. ఈ నెల 30న అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించ తలపెట్టిన ధర్నా విజ యవంతం కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బంగారయ్య, జి.శివకుమార్, ఎస్ఎస్‌విడి సూర్యనారాయణ, సూరెడ్డి జగన్ మోహన్, సూర్యప్రకాష్, పెంటకోట సూరిబాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం అన్నారు. బోయపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందు సీట్లో డ్రైవర్ పక్కన పాసింజర్లను కూర్చో బెట్టరాదని అందరూ కూడా యథావిధిగా యూనిఫామ్ ధరించాలని అన్నారు. నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ధర్మవరం విద్యార్థులు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు తెలిపారు. ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు అండర్ - 14 విభాగంలో నిఖిత, నిహారిక, శ్రావ్య, గీతస్వీత అలాగే అండర్ - 17 విభాగంలో మహాలక్ష్మి, జయశ్రీ, వివేక్‌లు ఎంపికయ్యారని వెల్లడించారు. వీరిని పీఈటీ దీపిక, ఉపాధ్యాయులు లలితాంబ, కుసుమకుమారి, విజయ, బి.శ్రీను, అరుణ, గారా ప్రకాష్, కృష్ణ వేణి, అప్పలనాయుడు, తదితరులు అభినందించారు.

గడప-గడపకూ ఆడారి

విశాలాంధ్ర - మల్కాపురం: గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 59వ వార్డు గంగానగర్లో నిర్వహించిన కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు స్థానికుల విన్నవం మేరకు సామాజిక భవనాన్ని పరిశీలించి దాని అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీలో కాలువలు రహదారులు కల్వర్టును పరిశీలించి త్వరలోనే వీటిన నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మిగిలి ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో దళితులపై కేసులు

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసీపీ ప్రభుత్వంలో దళితులపై కేసులు పెరిగిపోయాయని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చేపడుతున్న రిలేనిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం టిడిపి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు.

వంగలపూడి అనిత మాట్లాడుతూ దళితులకు అన్యాయం జరుగుతుందని వారి తరుపున పోరాడినందుకే తనపై 20కేసులు పెట్టారని తెలిపారు. దళితుల ఓట్లు వేయించుకుని, గద్దె నెక్కిన జగన్ దళితుల అణచివేతగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్‌ను పిచ్చోడ్ని చేసి, రోడ్లపైకి ఈడ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, దళిత నాయకులు పల్లా విలియం కేరి, సూరా సుబ్రమణ్యం, కశింకోట సత్తిబాబు, గుడింబంటి శాంతమ్మ, గుల్లా నాగరాజు, ఏడిద సురేష్, చిరుకూరి పేర్రాజు, బోడపాటి శ్రీను, కుందూరు కుమార్, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో నల్ల దుస్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పరిపాలిస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఏ తప్పు చేయని బాబుపై అక్రమంగా కేసులు పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్ రాజ్, విజయరామరాజు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, వర్రే రాంబాబు, గెద్దాడ రాంబాబు, జోసఫ్, శాంతారావు, గెద్దాడ అప్పారావు, పీవీఎన్ మూర్తి, జాన్ రమేష్, పెంటయ్య, వరప్రసాద్, నాగేశ్వరరావు, అప్పలరాజు, మిండి గోవిందా, కర్రీ కృష్ణ, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ చిన్న కొండబాబు, మండల ఉపాధ్యక్షులు పాటి బింబాబు, మండల ఆర్గనైజన్ కార్యదర్శి విన్నయ్య, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మత్యారాస రామరాజు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ, నుర్మతి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చిన్నారావు, లోచలి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు మహేష్, క్లస్టర్ ఇన్‌చార్జి సొమెలి రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట: 2024ఎన్నికలు తరువాత వైసీపీ భూస్థాపితం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం 11వ రోజు కశింకోట మండలం కన్నూరు పాలెంలో మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి అధ్యక్షతన టీడీపీ రిలే నిరాహార దీక్షలలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరూ చంద్రబాబు నాయుడు కోసం ఎదురుచూస్తున్నారు అని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా టీడీపీ శ్రేణులు భయపడరు అని అన్నారు. దీక్షలకు జనసేన నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ కుంద్రాపూ రాము నాయుడు, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు, కుంద్రాపూ అక్కూ నాయుడు, ఎర్రి నాయుడు, యూనిట్ ఇన్‌చార్జి చుక్కా ప్రసాద్, వేగి గోపీకృష్ణ, పెంటకోట రాము, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, కడిమిశెట్టి నరసింగరావు, మాజీ వైస్ ఎంపీపీ చిరీకి సన్యాసి నాయుడు, మెడిశెట్టి సన్యాసి నాయుడు, చరకం ఈశ్వరరావు, రెడ్డి సూరిబాబు, వర్రీ పోతురాజు, కలగా సోమేశ్వరరావు, ఎంపీటీసీ బుద్ధి రెడ్డి అప్పడు, నైనంశెట్టి రమణరావు, బుద్ధిరెడ్డి గంగయ్య, షేక్ బాబర్, రమేష్ సత్యనారాయణ, చేబోలు సూరిబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S 177/2022

బిట్వీన్ :
అర్జి అప్పారావు వగైరా
..వాదులు

అండ్ :
బురిడి నాగభూషణం వగైరా
..ప్రతివాదులు

దావా నోటీసు

2వ ప్రతివాది :
బురిడి కుమారి, భర్త నాగభూషణం, డోర్ నెంబర్ 304, తిలక్ షోరూం రోడ్డు, 4వ వీధి-ద్వారకానగర్, విశాఖపట్నం.
3వ ప్రతివాది :
బురిడి వాసు, తండ్రి నాగభూషణం, డిటో.
4వ ప్రతివాది :
బురిడి చంద్రశేఖర్, తండ్రి నాగభూషణం, డిటో

పై దావాలో వాదులు ప్లయింట్ షెడ్యూల్ ఆస్తులు అనుభవించుటలో మీరు అంతరాయం కలిగించకుండా మీపై పర్మినెంట్ ఇంజక్షన్ ఇప్పించమని కోరుచూ మీపై దావా దాఖలు చేసియున్నందున అందుకు మీకు ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో తే 4-10-2023దీని స్వయంగా కానీ సరియైన భోగట్టా ఇవ్వబడిన న్యాయవాది ద్వారా గానీ పగలు 10 గంటలకు హాజరయి తెలియపరుచుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమందు తీర్మానింపబడును.

శృంగవరపుకోట
17-09-2023

మండా కామేశ్వరరావు
వాదుల తరపు న్యాయవాది

నిరుపయోగంగా ఆనందపురం హైవే పార్క్

విశాలాంధ్ర - ఆనందపురం: నేషనల్ హైవేలో నిర్మించిన వేములవలస జంక్షన్ ఆనందపురం ఫ్లైఓవర్ దగ్గర నూతనంగా నిర్మించిన పార్కులో పిచ్చి మొక్కలు మొలిచాయి. పార్కులో చెత్తాచెదారంతో చిందరవందరగా తయారైంది. పార్కును నేషనల్ హైవే వారు అభివృద్ధి చేయక గాలికి వదిలేసారు. పార్క్ లోపల బయట చెత్తాచెదారంతో పార్క్ అంతా అధ్వాన్న స్థితిలో ఉంది. అలాగే జంక్షన్ వద్ద నిత్యం నిరంతర ట్రాఫిక్ సమస్య వాహనదారులైతే తరచూ తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. వైజాగ్ నుంచి వచ్చే వాహనాలు ఇటు విజయనగరం, శ్రీకాకుళం వెళ్లాలంటే ఈ రోడ్డు ఆధారం. ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంటుంది. అనేకసార్లు వాహనదారులకు ప్రమాదాలు జరిగినప్పటికీ కూడా సంబంధిత అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

30 మంది ట్రైనీ ఎంపీడీఓలకు శిక్షణ

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా గ్రూప్-1లో ఎంపికైన 30 మంది ఎంపీడీవోలకు ఆరు నెలల ట్రైనింగ్‌లో భాగంగా ట్రైనింగ్ పొందుతున్నారు. ట్రైనింగ్‌లో భాగంగా ఐటీడీఏ పర్యటనలో అనంతగిరి మండలంలో గల పర్యాటక ప్రదేశాలు బొర్రా గుహలు, కటికీ వాటర్ ఫాల్స్ సందర్శించుకొని మండలంలో అభివృద్ధి పనులను పర్యవేక్షణ ఎలా జరుగుతుందో తెలుసుకొనడానికి వచ్చిన ట్రైనింగ్ బృందం వారికి గౌరవ ఎంపీడీవో ఏవీవీ కుమార్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ థింసా నృత్యంతో వారిని అలరించారు. చిలకల గడ్డ పంచాయతీ కేంద్రంలో అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అరట్లకోటలో హెచ్ఐవీ పరీక్షలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్స్, సీడ్ మొబైల్ ఐసిటిసి ఆధ్వర్యంలో మండలంలోని అరట్లకోట గ్రామంలో పలువురికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ అర్జున్ హెచ్ఐవిపై అవగాహన కల్గించారు. ఈకార్యక్రమంలో ఎల్‌టి కె.కిషోర్ కుమార్, లింక్ వర్కర్ జీసీహెచ్ నరసింగరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా జల దీక్ష

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు సారథ్యంలో శుక్రవారం శారదా నదిలో జల దీక్ష చేస్తూ వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేస్తున్నారని నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభిస్తుందని వచ్చే ఎన్నికల్లో వైసిపి గల్లంతవుతుందని భయాందోళనతో రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబుని ఏదో విధంగా తొలగించుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, బోడి వెంకటరావు, బొద్దేడ మురళి, మల్ల గణేష్, అండిబోయిన శేషు, విల్లూరి రమణబాబు, కర్రీ మల్లేశ్వరరావు ,మల్ల శివన్నారాయణ, సాలాపు నాయుడు, బుద్ధ శ్రీనివాసరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, మారిశెట్టి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ నుంచి మల్టీ ఛానల్ ఫుల్ ఫిల్మెంట్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో మల్టీ-ఛానల్ ఫుల్‌ఫిల్‌మెంట్ ని ప్రారంభించినట్లు ఈరోజు అమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఈ ఆవిష్కరణతో, డీ 2 సీ బ్రాండ్‌లు, తయారీదారులు మరియు పరిశ్రమలలోని రిటైలర్‌లతో సహా విక్రేతలు తమ ఫుల్ ఫిల్మెంట్ కార్యకలాపాలను విప్లవాత్మకంగా మార్చవచ్చు. అమెజాన్ యొక్క భారత దేశ వ్యాప్త కార్యకలాపాలు, అత్యాధునికమైన ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాలు మరియు వారి స్వంత వెబ్‌సైట్‌లతో సహా విస్తృత శ్రేణి విక్రయ ఛానెల్‌ల నుండి స్వీకరించబడిన కస్టమర్ ఆర్డర్‌లను నిర్వహించడానికి లాజిస్టిక్స్ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా తమ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇది అసాధారణమైన వేగం మరియు సౌలభ్యంతో సౌకర్యవంతమైన ఫుల్ ఫిల్మెంట్ను అనుమతిస్తుంది. ఎం సీ ఎఫ్ ద్వారా, అమెజాన్ కస్టమర్ ఆర్డర్ ఫుల్ ఫుల్‌ఫిల్‌మెంట్ప్రజాస్వామ్యం చేస్తుంది.

ఈ -క్రాఫ్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - కొయ్యూరు : గిరి రైతాంగం సాగు చేసే పంటలకు సంబంధించి ఈ- క్రాప్ నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఉమాదేవి తెలిపారు.



మండలంలోని కొండ గోకిరి రైతు భరోసా కేంద్రంలో ఈ-క్రాప్ నమోదుపై రైతు భరోసా కేంద్ర సిబ్బందికి ఏవో శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది రైతుల యొక్క పూర్తి వివరాలు వారు సాగు చేస్తున్న పంటలు ఎంత విస్తీర్ణంలో ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారో పూర్తి వివరాలను ఈ-క్రాప్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎంపీఈవోలు వీహెచ్ఎలు వీఐఏలు పాల్గొన్నారు.

కుంజా భాస్కరరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని కుంజవారిగూడెం సిపిఎం శాఖ సభ్యులు కుంజా భాస్కర్ రావు (58) అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. పార్టీ జెండాను భాస్కర్‌రావు భౌతికాయంపై కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడి మల్లయ్య, స్థానిక పార్టీ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుండి గుడిసె పర్యాటకానికి అనుమతులు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయితీలో గల పర్యాటక ప్రదేశం గుడిసె ప్రవేశానికి అనుమతులు ఇస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె ఆజాద్ పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీ నుండి రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం నిలిపివేసినట్లు గతంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగిందని యధావిధిగా ఈనెల 23వ తేదీ నుండి పర్యాటకులకు గుడిసె గ్రాస్ ల్యాండ్ వెళ్లడానికి అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - మల్కాపురం: వరసిద్ధి వినాయకచవితి వేడుకలలో భాగంగా పారిశ్రామిక ప్రాంతం పరిధి 60వ వార్డు పరిధిలోని మహాత్మాగాంధీ వాణిజ్య సముదాయంలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ ప్రారంభించారు. స్థానిక వర్తకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సురేష్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడంతోపాటు అన్నసమారాధన కార్యక్రమం ద్వారా అనేకమంది ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో దుకాణాల యజమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: రేఖపల్లిలో గణపతి నవరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట దాతలు తాటి గోపాలరావు, కుటుంబ సభ్యులు భీమవరం వారి నేతృత్వంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రేవు నాగేశ్వరరావు, సభ్యులు ముత్యాల అప్పన్న బాబు, పొద్దుల సత్తిబాబు, బాగుల బాలు, బాగుల రాజు, ములకాల కిషోర్, సివగిరి రామకృష్ణ, ముత్యాల పులి రాజు, గంగుల నాగు (నాగేశ్వరరావు), బాగుల కృష్ణ, బాగుల చక్రపాణి, బొర్రా సూర్య, గూటాల శివ, శివగిరీ శ్రీనువాస్, ముత్యాల సత్యనారాయణ, గూటాల రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ అధికారుల సమస్యలపై చర్చ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్రనాథ్ సిన్హాతో సమావేశమై ఆర్ఐఎన్ఎల్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అధికారులకు సంబంధించిన పలు సమస్యలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఎంపి జీవీఎల్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన స్టీల్ ఎగ్జిక్యూవ్స్ అసోసియేషన్ (ఎస్ఇఎ) ప్రధాన కార్యదర్శి కెవిడి ప్రసాద్ ఇతరులు ఉన్నారు. ఆర్ఐఎన్ఎల్ బోర్డు ద్వారా ప్రమోషన్ పాలసీని ఖరారు చేయడంలో జాప్యం కారణంగా 2019 నుండి పెండింగ్‌లో ఉన్న ఎగ్జిక్యూటివ్‌ల పదోన్నతుల పెండింగ్ సమస్యను ఈ సమావేశంలో జీవీఎల్ నరసింహారావు లేవనెత్తారు. యువ ఇంజనీర్లకు 2021 నుంచి టైమ్‌బౌండ్ ప్రమోషన్లు ఇవ్వడం లేదని, దీంతో వారి నైతిక స్థైర్యం బాగా తగ్గిపోయిందని ఎంపీ జీవీఎల్ స్టీల్ సెక్రటరీకి తెలియజేశారు.

మావోయిస్టుల ఇలాకాలో ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం సాయంత్రం మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చింతూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లచ్చిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీరు సమస్యలు, భూమి సమస్యలపై ఎస్పీ వద్ద విన్నవించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ అప్పలనాయుడు, ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తిలో నారీ శక్తివందన కార్యక్రమం

విశాలాంధ్ర - పెందుర్తి : పార్లమెంటు సభల్లో మహిళా బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పెందుర్తిలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాము నాయుడు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నిరీక్షణగా ఉన్న మహిళ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఓబీసీ అధ్యక్షులు కంచిపాటి వెంకట సన్యాసిరావు, పెందుర్తి రూరల్ మండల అధ్యక్షులు కాళ్ళ జగన్మోహన్ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎర్ర అచ్చం నాయుడు, పెందుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బడిబస్సు పునరుద్ధరణకు ఆర్టీసీ డిపో మేనేజర్ హామీ

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని అన్నవరంల బి.సి. బాలికల వసతి గృహం నుండి జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ కు బడి బస్సును పునరుద్ధరించేందుకు అనకాపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. పాఠశాల విద్యార్థినుల సమస్యను శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు మీడియాకు తెలియజేశారు. వినతిపత్రాన్ని ఎస్. ఎఫ్.ఐ జిల్లా కోశాధికారి తరుణ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్, కోశాధికారి వి వి శ్రీనివాసరావు, దొర ఇచ్చారు. ఈ మేరకు డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బడి బస్సును అన్నవరం నుంచి చోడవరం గర్ల్స్ స్కూల్ వరకు రాను పోను నడవడం ప్రారంభిస్తామని, విద్యార్థులు ఉచితపాసులు వెంటనే చేయించుకోవాలని, పాసులు పూర్తి అయిన వెంటనే బడిబస్సు ప్రారంభిస్తామని డి.ఎం. తెలియజేశారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్.ఎఫ్.ఐ. నేత తరుణ్, సి.ఐ.టి.యు. నాయకులు ఆర్.శంకర్, దొర, వి.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులకు విద్యార్థి నేతలు కృతజ్ఞతలు తెలియజేసారు.



మాజీ ఎమ్మెల్యే అనిత వ్యతిరేకులంతా ఒకటవుతున్నారు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు వ్యతిరేకంగా ఉన్న నాయకులంతా ఒకటవుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కలిసి రాబోయే ఎన్నికల్లోకి వెళ్తాయని స్వయంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. అయితే పవన్ కళ్యాణ్ ప్రకటించినప్పటికీ ఇక్కడ జనసేన నాయకులు, టిడిపి నాయకులతో కలిసేలా కనిపించడం లేదు. చంద్రబాబునాయుడు అరెస్టు తర్వాత పాయకరావుపేట నియోజకర్గంలో టిడిపి నాయకులు చేపడుతున్న దీక్షలో ఒక్క జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనలేదు. ఇప్పటికే జనసేన నాయకులు గెడ్డం బుజ్జి పాయకరావు పేటకు జనసేనకు టిక్కెట్టు ఇవ్వాలని కోరుతున్నారు. ఒకవేళ పొత్తులో టిడిపికి ఇస్తే ఆ టిక్కెట్టు కూడా వంగలపూడి అనితకు ఇస్తే కలిసి పని చేయబోమని స్వయంగా ప్రకటించారు. అంతేగాక జనసేన తరుపున పోటీలో దింపేందుకు గెడ్డం బుజ్జి అభ్యర్థిని కూడా సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వంగలపూడి అనితను వ్యతిరేకించి టిడిపి నుండి సస్పెండైన నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులు వారి అనుచర వర్గంతో కలిసి గుంటపల్లిలో గెడ్డం బుజ్జిని కలిసి రాజకీయాలు గురించి చర్చించారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన పొత్తు ఉందని చెప్పారు కాబట్టే గెడ్డం బుజ్జిని కలిశామని సస్పెండైన నాయకులు చెబుతున్నప్పటికీ వీరందరి ఎజెండా వంగలపూడి అనితకు వ్యతిరేకంగా పనిచేయడమే అని అందరూ అంటున్న మాట. శత్రువు శత్రువులు అందరూ మిత్రులవుతున్నారని పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు. గెడ్డం బుజ్జిని కలిసిన వారిలో దేవవరపు ఆనంద్‌కుమార్, కలిగట్ల శ్రీను, బోయిడి రాజబాబు, సుంకర సూరిబాబు, గొల్లపల్లి నాగు, భజంత్రీల శివ, పడాల కోటి, ముత్తి జగదీష్, కోడూరి నూకరాజు, గంటా థామస్ తదితరులు ఉన్నారు.

కడిగిన ముత్యంలా చంద్రబాబు బయిటకు వస్తారు

విశాలాంధ్ర - పెందుర్తి: జగన్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయిటకు వస్తారని మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ పెందుర్తి నియోజకవర్గం, చిన ముసిడివాడలో టిడిపి, జనసేన నాయకులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జీవీఎంసీ 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బండారు మాట్లాడారు. 14 రోజులుగా చంద్ర బాబును జ్యుడిషియల్ కస్టడిలో ఉంచినప్పటికి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని విమర్శించారు. సిఐడి చీఫ్ సంజయ్ ముఖ్యమంత్రి జగన్ గుమస్తాలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ 45 ఏళ్లపాటు రాజకీయాల్లో నిజాయితీపరుడిగా కొనసాగు తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు దారుణంగా ఉందని దుయ్యబట్టారు.

కార్యక్రమంలో జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు కరక దేముడు, రెడ్డి నారాయణరావు, వేగి పరమేశ్వరరావు, అవగడ్డ అప్పలనాయుడు, పీల జితేంద్ర, జనసేన నాయకులు కంచిపాటి మధు, సేనాపతి, శేఖర్, ఒబ్బిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు రహదారుల ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రహదారులు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిసూరజ్ గానోరే పేర్కొన్నారు. శుక్రవారం మారేడుమిల్లి, వైరామవరం ఎగువ ప్రాంతంలోని కానివాడ గ్రామానికి ఘాట్ రోడ్డును ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. బంద గ్రామం నుండి కానివాడ గ్రామానికి సంబంధించిన ఘాట్ రోడ్డు ఆరు కిలోమీటర్లకు ఉపాధి హామీ పథకం నిధులతో 4.5 కోట్లతో సిసి రోడ్డు అదేవిధంగా ఒక కిలోమీటర్ బీటీ రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలించి రెండు నెలలలో ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్ర బాబు. ఎడబ్ల్యూఓ రామ తులసి, మండల విద్యాశాఖ అధికారి తాతబ్బాయి దొర, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను, ఏపీవోలు రెడ్డి బాబు, స్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారి సుధారాణి, ఏఈ లు పి.వెంకటరమణ, సీతారాం, శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ పి.రామ్ రెడ్డి, కాంట్రాక్టర్లు సాయిబాబు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై నాగ జగదీష్ ధ్వజం

విశాలాంధ్ర - మునగపాక: చంద్రబాబు అక్రమ అరెస్టు సందర్భంగా ఆడారి కన్నబాబు, దొక్క నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షా శిబిరంలో నిరసనలు తెలియజేశారు. అనకాపల్లి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు నాయుడును అక్రంగా అరెస్టు చేశారని ఆధారం లేకుండా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని అన్నారు. అనంతరం ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తప్పుడు కేసులతో ఆయనను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరశెట్టి శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, ఇల్లూరి నూక నరసింహారావు, కాండ్రేగుల పరదేశి నాయుడు, పెంటకోట శ్రీరామ్ మూర్తి, వెలగా మురళి,ఆడారి జానకి, రేబాక మాలతి పాల్గొన్నారు.

టీడీపీ ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శుక్రవారం రాత్రి పాయకరావుపేటలో టిడిపి నాయకులు చేపట్టిన కాగడాల ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోని పెదిరెడ్డి వారి వీధిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులను ఎస్సై జోగారావు అడ్డుకున్నారు. ప్రదర్శన నిర్వహించడానికి వీల్లేదంటూ హెచ్చరించారు. వీధి చివర వరకు ప్రదర్శన చేస్తామని పెదిరెడ్డి శ్రీను చెప్పినప్పటికీ, ప్రదర్శన నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపి నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, మల్లపురెడ్డి రమాకుమారి, బొంది కాశీ విశ్వనాథ్, పల్లా విలియం కేరి, కసింకోట సత్తిబాబు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, గుల్ల నాగరాజు, వేములపూడి అప్పారావు, ఆది, తదితరులు పాల్గొన్నారు.

వీడిన హత్య మిస్టరీ

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం రామన్నపాలెం రోడ్డులో జరిగిన హత్యపై మిస్టరీ వీడింది. నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమయంలో విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణికుల కోసం ఎదురుచూస్తున్న ఏపీ 39 విఏ 1506 నెంబర్ గల ఆటోలో మలిశెట్టి అరవింద్ అనే డ్రైవర్ ఉండగా మృతుడు రవి అతని స్నేహితుడు సురేష్ కలసి ఆటో వద్దకు వచ్చి విశాఖలో గల టూరిస్ట్ ప్రదేశాలు చూపించడానికి 2500 రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని మూడు రోజులపాటు అరవింద్ ఆటోలో టూరిస్ట్ ప్రదేశాలకు ముగ్గురు కలిసి తిరిగి మద్యం సేవించి ఎంజాయ్ చేశారని తెలిపారు. మృతుడు ధనిమిరెడ్డి రవి ఫోన్ పే నుంచి తిప్పల గణేష్ అనే మరొక యువకుడికి డబ్బులు పంపించాడు. మృతుడు రవి ఈ నెల 15వ తేదీన తన స్నేహితుడు సురేష్‌తో కాకినాడ వెళ్లి ఈ నెల 17వ తేదీన నర్సీపట్నంలో గల వెంకటాద్రి లాడ్జిలో రూమ్ తీసుకున్నాడని ఏఎస్పి తెలిపారు. ఈనెల 19వ తేదీ సాయంత్రం మృతుడు రవి మలిశెట్టి అరవిందుకు ఫోన్ చేసి రమ్మనగా అరవింద్ ఆటోలో తిప్పల గణేష్‌తో కలిసి రాత్రి 9 గంటలకు నర్సీపట్నం చేరుకున్నాడు. ముగ్గురు కలిసి ఆటోలో బయలుదేరి వెళుతూ దారిలో మూడు బీర్ బాటిల్లు బిర్యాని కొనుగోలు చేసి ముగ్గురు కలిసి మద్యం సేవించారు. మృతుడు రవి తనకు రామన్నపాలెంలో తెలిసిన వాళ్ళు ఉన్నారని నేను వారి వద్దకు వెళ్తానని చెప్పి తనతో వచ్చిన అరవిందు, గణేష్లను రామన్నపాలెం రోడ్లో ఆటో వద్ద ఉండమని చెప్పి వెళ్ళాడు. ఇంతలో అరవిందు, గణేష్లు కలిసి రవి వద్ద చాలా డబ్బులు ఉన్నాయని విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నాడని, అతని వద్ద ఏటీఎం కార్డు కూడా ఉందని అందులో ఎక్కువ డబ్బులు ఉంటుందని భావించి, రవి ఏటీఎం పిన్ నెంబర్ కూడా తెలుసు కదా రవిని చంపేసి అతని వద్ద ఉన్న పర్సు సెల్ ఫోను ఏటీఎం కార్డు తీసుకొని వెళ్ళిపోదామని పతకం రచించి సుమారు తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో రవి తిరిగిరాగా వెంటనే అరవిందు గణేష్లు కలిసి రవిపై దాడి చేసి రాయితో కొట్టి చంపేశారని ఏఎస్పీ తెలిపారు. మృతుడి రవి సోదరుడు దనిమి రెడ్డి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతుడు రవిది మాకవరపాలెం మండలం దొంగలవాని పాలెం గ్రామంగా గుర్తించారు.

నిందితులు మలిశెట్టి అరవింద్ పెందుర్తి గ్రామమని, తెప్పల గణేష్ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం గా గుర్తించామని తెలిపారు. అనకాపల్లిఎస్పి మురళీకృష్ణ పర్యవేక్షణలో దర్యాప్తు ముమ్మరం చేసి 30 గంటలలో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ రమణయ్య మాకరుపాలెం ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ - జి.మాడుగుల: మండలంలో గల సోలభం పంచాయతీ పెదబయలు గ్రామంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యటించారు. గ్రామంలో మొబైల్ ఆధార్ సెంటర్‌ను స్థానిక పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొన్న పలు సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రమైన చీడికాడ శివారు గోపి నగర్‌లో వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఎంపీపీ కూరచా జయమ్మ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పిల్లా సుందరం, వైసీపీ గ్రామ కన్వీనర్ పరవాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కోణం గ్రామంలో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఈనెల 24న భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నామని పాలకుర్తి సర్వారావు, సంతోష్ అన్నారు.

మోస్తరు వర్షంతో ఉపశమనం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. గత మూడు రోజుల నుంచి ఎండలతో ప్రజలు తీవ్ర ఉక్కపోతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమే చినుకులతో ప్రారంభమై మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. మెట్ట ప్రాంతంలో ఎండిపోతున్న వరి పంటలతో పాటు ఇతర ఈ వర్షం మేలు చేసింది.

రహదారి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలం గెమ్మెలి పంచాయితీ గొడుగురాయి గ్రామంలో 35లక్షలు రూపాయలతో మహాదేవపురం మెయిన్ రోడ్డు నుండి గొడుగురాయి వరకు రహదారి పనులను ప్రారంభించారు. మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చొరవతో తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సూపర్ సర్పంచ్ రవి, వార్డు మెంబర్ నారాయణమ్మ, పంచాయితీ సీనియర్ నాయకులు గణపతి, అప్పలనాయుడు, వలసయ్య, సత్తిబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ రాంబాబు, లువ్వాసింగి ఎంపీటీసీ సన్యాసి దొర, సొలభం ఎంపీటీసీ చిన్నారావు, సచివాలయం కన్వీనర్లు సూర్యప్రకాష్ నాయుడు, బాలయ్యపడాల్, కొండబాబు, ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధీర్ పాల్గొన్నారు.

ఏజెన్సీ మారుమూల గ్రామాలకు రహదారి

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిసూరజ్ గానోరే పేర్కొన్నారు. శుక్రవారం మారేడుమిల్లి, వై.రామవరం ఎగువ ప్రాంతంలోని కానివాడ గ్రామానికి ఘాట్ రోడ్‌ను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద గ్రామం నుండి కానివాడ గ్రామానికి సంబంధించిన ఘాట్ రోడ్డు ఆరు కిలోమీటర్లకు ఉపాధి హామీ పథకం నిధులతో 4.5 కోట్లతో సిసి రోడ్డు అదేవిధంగా ఒక కిలోమీటర్ బీటీ రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలించి రెండు నెలలలో ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలను సందర్శించి, వివరాలు ఆరా తీశారు. కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

వైజాగ్ బే మారథాన్ కోసం ఓయో ప్రత్యేక రాయితీలు

విశాలాంధ్ర- విశాఖ సిటీ : అంతర్జాతీయ ఆతిథ్య రంగ కంపెనీ ఓయో , రాబోయే వైజాగ్ బే మారథాన్‌తో వ్యూహాత్మక వసతి భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమం యొక్క అధికారిక వసతి భాగస్వామిగా, ఓయోఈ మారథాన్లో పాల్గొనేవారికి 54 శాతం తగ్గింపును వసతి పరంగా అందిస్తుంది. ఈ సందర్భంగా ఓయో ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వరుణ్ జైన్ మాట్లాడుతూ ఓయో యాప్‌లో లాగిన్ అయి , విశాఖపట్నంలోని ప్రాపర్టీని ఎంచుకుని, కూపన్ కోడ్‌ల నుండి వైజాగ్ బే మారథాన్ 'ని ఎంచుకుని, బుక్ నౌ అండ్ పే ఎట్ హోటల్ బటన్ ను నొక్కడం ద్వారా ఈ ఆఫర్ పొందవచ్చునన్నారు. దీనితో పాటు, మారథాన్ లో పాల్గొనే కొంతమందితో పాటుగా వారి కుటుంబ సభ్యులకు మరియు ఈవెంట్ నిర్వాహకులకు ప్రత్యేక వసతిని కూడా ఓయో అందిస్తోందన్నారు. అధికారిక వసతి భాగస్వామిగా, ఓయో విశాఖపట్నం మరియు చుట్టుపక్కల అనేక రకాల లాడ్జింగ్ అవకాశాలను అందిస్తుందని చెప్పారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం పరిధి గాయత్రి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 10.15 లక్షలు రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత పాటించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ దుర్గాప్రసాద్, వైసిపి నాయకులు అంగటి సూరిబాబు, అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చందు యాదవ్, ఉమామహేశ్వరరావు, కాలనివాసులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాల ఉచిత సరఫరా గుర్తింపు శిబిరాలు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో ఉన్న వికలాంగులు, వృద్ధులకు ఉచిత ఉపకరణాలు అంద జేయుటకు గాను జిల్లాలోని నాలుగు కేంద్రాలలో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తించిన వారికి అవసరమైన పరికరాలు హైదరా బాదుకు చెందిన ప్రముఖ కృత్రిమ అవయ వాల తయారీ కేంద్రం ఆలిమ్-కో ద్వారా సరఫరా చేయడం జరుగు తుందన్నారు. ఈ శిబిరాలు అనకాపల్లి, చోడవరం, ఎల మంచిలి, నర్సీపట్నంలలో ఉదయం గం.10ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు అందజేయడం జరుగుతా యన్నారు. విక లాంగులు వయోవృద్ధులు ఈ శిబిరాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 26వ తేదీ మంగళవారం అనకాపల్లి అచ్యుతా పురం కసింకోట మునగపాక పరవాడ సబ్బవరం మండలాల వారికి ఏఎంఏఎల్ కళాశాలలో 27వ తేదీ బుధ వారం బుచ్చయ్యపేట చీడికాడ చోడవరం దేవరాపల్లి కె కోటపాడు రావికమతం వి.మాడుగుల మండలాల వారికి చోడవరం గవర్న మెంట్ హైస్కూల్లో 28వ తేదీ శుక్రవారం నక్కపల్లి పాయక రావుపేట ఎస్. రాయ వరం మండలాల వారికి ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29వ తేదీ శుక్రవారం గొలుగొండ కోటవురట్ల మాకవర పాలెం నర్సీపట్నం నాతవరం రోలుగుంట మండలాల వారికి నర్సీపట్నం పెద్ద వడ్డేపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కావలెను. ఉప కరణముల గుర్తింపు కొరకు హాజరుగు వారు మెడికల్ బోర్డు ద్వారా జారీ చేసిన సదరమ్ వైద్య ధృవీకరణ (40 % లేదా అంతకన్నా ఎక్కువ) ఆదాయ ధృవీకరణ పత్రము (నెలకు15 వేలకుమించకుండా) రేషన్ కార్డ్ లేదా ఓటరు కార్డు (చిరునామా కొరకు), ఆధార్ కార్డ్,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (అంగవైకల్యము కనిపించే విధంగా ఉన్నది) యూడిఐడి కార్డ్ తీసుకు రావాలన్నారు. అయితే అభ్యర్థి గత మూడు సంవత్స రములలో ఈ ఉపకరణములు తీసుకున్న వారు అర్హులు కారని, శిబిరాలు సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు మాత్రమేని వెల్లడించారు. శిబిరాలలో ఏవిధమైన వైద్య ధృవీకరణ పత్రాలు, పింఛన్లు మంజూరు చేయ బడవని చెప్పారు. అర్హత ఉన్న ఉపకరణాలను పొందవచ్చని ఆయన తెలిపారు.

బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరి కృషి కీలకమే

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - నర్సీపట్నం : రాష్ట్రంలో బాల్య వివాహాలును పూర్తి స్థాయిలో నిర్మూలన జరగాలంటే ప్రజా ప్రతినిధుల అండదండలు శత శాతం అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడియస్ నర్సీపట్నం చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్, జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యాన స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, విద్యా కార్యదర్శులుతో బాల్య వివాహాలు నిలుపుదలలో ప్రజా ప్రతినిధులు, వార్డుల సచివాలయాల కార్య దర్శులు ప్రత్యక్ష పాత్ర పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడ్ సంస్థ బాల్య వివాహాలు పై రూ పొందించిన వాల్ పోస్టర్లును సీతారాం చేతులు మీదుగా ఆవిష్క రించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు మండలాల్లోని అధి కారులు, అనధి కారులు, ప్రజా ప్రతినిధులు బాలలుతో పని చేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలుతో వివిధ కార్య క్రమా లను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషణ మ హొత్సవ ఎగ్జిబిషన్‌ను ప్రారం భించారు. కార్యక్రమంలో నర్సీపట్నం ముని సిపల్ చైర్మన్ శ్రీమతి సుబ్బలక్ష్మి, నర్సిపట్నం ఎంపిపి.సుర్ల రాజేశ్వరి, ఐసిడిఎస్. నర్సీపట్నం సిడిపిఒ.కె.మేరీ సువార్త, నర్సీపట్నం మునిసిపల్ వైయస్ ఛైర్మెన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు ఆదిలక్ష్మి, రత్నం, తహశీల్దార్ అన్నాజీరావు, మునిసిపల్ కమిషనర్ కనకారావు, ఎంపిడిఓ. జయ మాధవి, సబ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్, సీడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి సన్యాసి రాజు నర్సీపట్నం, మాకవర పాలెం మండల విద్యా శాఖాధికారులు తలుపులు, పి.ఎస్.ఎన్.మూర్తి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మావోయిస్టు వారోత్సవ సందర్భంగా పోలీసులు విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - జిమాడుగుల : ఏవో బిలో మావోయి స్టులు మావోయిస్టు అమరవీరుల వారోత్స వాలు పిలువు నివ్వడంతో మండలంలో పోలీసులు అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టారు. అల్లూరి జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లో పోలీస్ కూంబింగ్ పార్టీలు సంచరిస్తున్నాయని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో అన్ని కల్వర్టను, బ్రిడ్జను, ఎలక్ట్రానిక్స్ డ్రోన్లతో క్షుణ్ణంగా తనిఖీలు, అలాగే మండల కేంద్రానికి వచ్చే వాహనాలు తనిఖీ చేసి వాహనాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి అనుమానం కలిగిన వారి వివరాలను అడిగి తెలుసుకుని విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ-రక్ష పాస్ పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - రావికమతం : జగనన్న భు-హకు భూ-రక్ష పాస్ పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు హాలు, మరియు గ్రామ రైతాంగం డిమాండ్ చేస్తున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ పలువురు రైతులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న భు-హకు భూ- రక్ష సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ప్రజలకు ఎంతో మేలును కలిగించిం దన్నారు. అయితే ఇటీవల కాలంగా మా కౌగుంట, బుడ్డి బంద రెవెన్యూలో సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం పాసుపుస్తకాలు కూడా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి సుమారు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ రైతాంగానికి పాస్ పుస్తకాలు పంపిణీ చేయక పోవడం వలన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తాసిల్దారు, ఆర్డిఓ, జెసి, జిల్లా కలెక్టర్ స్థాయి అధికారుల దృష్టికి రహితాంగం తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయితే ఎక్కడైతే సమస్య జరిగిందో సమస్య ఏర్పడిన రైతులకు సంబంధించిన పాసు పుస్తకాలను నిలుపుదల చేసుకొని మిగిలిన వారం దరికీ పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రైతాంగానికి మేలు చేయాలని పలువురు కోరుతున్నారు

75వ వార్డులో కొనసాగుతున్న నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ 75వ వార్డులో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ గత మూడు రోజులుగా రాష్ట్రం మొత్తంగా ప్రతి మండలము లోను రిలే నిరాహారదీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నారు.

అమలకు నోచుకోని రిజర్వేషన్లకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలా?

మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : 2024 నుంచి అమలు జరుపుతారని ఆశించిన మహిళా రిజర్వేషన్లు 2029 నుంచి అమలు జరుగుతాయా లేక 2034 నుంచి అమలు జరుగు తాయా అనేది తెలియదు. ఆ నాటికి ఏ ప్రభుత్వం అమలు జరుపుతుందో తెలియదు. దీనికోసం ఇంత ఆదరాబాదరాగా పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపడం పెద్ద ఫార్స్ అని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల బిల్లు చిత్తశుద్ధితో ఆమోదించింది కాదు. దీనిని 2024 నుంచి అమలు జరపడానికి జనాభా లెక్కలు, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన కమిటీలు అవసరం లేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల జనాభాను పరిగణలోకి తీసుకుని వచ్చే ఎన్నికల నుంచే అమలు జరపవచ్చు. పెద్ద నాయకుల నియోజకవర్గాలు ఎక్కడ మహిళలకు రిజర్వు అయిపోతాయో అనే భయంతోనే నిరవధిక వాయిదా చట్టాన్ని ఆమోదించడం దేశంలోని మహిళలను మోసగించడానికే. ప్రస్తుతం దేశంలో ప్రజామోదం. ఉన్న ప్రధాని మోదీ ఇటువంటి అవసవ్య బిల్లును ఆమోదించడం అవసరమా అని ప్రశ్నించారు. ధనికులతో పోరాడలేని సాధారణ ఓబీసీ మహిళలకు రాజ్యాంగ సవరణ ద్వారా చట్టసభల్లో స్థానం ఇవ్వరా? 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఓబీసీ మహిళలకు సామాజిక న్యాయం అందించరా? పార్లమెంటు ఆమోదించిన మహిళా బిల్లు ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు 2004 ఎన్నికల నుంచి అమలు చేయండి. లేదా ఓబీసీలకు 33 శాతం అంతర్గత రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హెూం మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి లేఖలు రాసినట్లు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు.

350 కేజీల గంజాయి పట్టివేత..ఐదుగురు అరెస్టు

విశాలాంధ్ర - సీలేరు : చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పర్య వేక్షణలో జీకేవీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్సై జె.రామ కృష్ణ విస్తృతంగా వాహన తనిఖీలు చేపడు తున్న క్రమంలో గురు వారం సాయం త్రం టిఆర్‌సి క్యాంప్ జంక్షన్ వద్ద 350 కేజీల గంజాయి పట్టు బడింది. దీనికి సంబంధించిన వివరాలను సీలేరు ఎస్సై జె.రామకృష్ణ వెల్లడించారు. మహారాష్ట్రకి చెందిన కమరున్నీషా సికందర్‌కి చింతపల్లి క్యాంప్‌కు చెందిన కొర్ర దార బాబు, కొర్ర జగ్గారావు, రెల్లి సీసాలైకాన్, కిల్లో రాజు, వంతల త్రినాథ్, ఎ.అంటేష్‌లు ఒక గ్రూపుగా గంజాయి కోసం బయట ప్రాంతాల నుండి వచ్చిన వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి గంజాయి సరఫరా చేస్తుంటారన్నారు.

వెలగని వీధి దీపాలు... దొంగల భయంతో జనం బేంబేలు

విశాలాంధ్ర - దేవీపట్నం : గోకవరం శివారు కృష్ణుని పాలెం పునరావాస కాలనీలో నిర్వాసితుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.19 గ్రామాలకు చెందిన 1280 కుటుంబాలకు చెందిన నిర్వాసిత కుటుంబాలు నివాసం ఉంటున్న ఈ కాలనీలో విద్యుత్ దీపాలు వెలగక రాత్రియితే చాలు జనం బేంబేలెత్తి పోతున్నారు.ఒక పక్క వీధి దీపాలు వెలగక జనం అవస్థలు పడుతుంటే మరో పక్క దొంగలు స్వైర్య విహారం నిర్వాసితులను కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇదిలా ఉండగా కాలనీలో రాత్రి అయ్యేసరికి క్షుద్ర పూజాలతో భయానక వాతావరణం తాండవిస్తుంది. పునరావాస కాలనీ ను పంచాయితీలో చేర్చలేదని మేము ఈ కాస్త సేవలు చేయటం గొప్పని పంచాయితీ అధికారులు చెబుతుండగా విద్యుత్ చార్జీలు కింద వేలాది రూపాయలు వడ్డీస్తు వసూళ్లకు పాల్పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు వీధి దీపాలు విషయం ను విస్మరించటం విడ్డురం గా ఉందని ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా వీధి దీపాలపై తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ధర్నా

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి ఏడువార్డుల టిడిపి నాయకుల ఆధ్వ ర్యంలో శుక్రవారం చంద్ర బాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బాబుతో మేము సైతం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు స్థానిక మల్కాపురం ఏడు గుడ్ల కూరలు వద్దా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్షపూరిత ధరణిలో తమ అధినేతను రిమాండ్‌కు తరలించడం అన్యా యమని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగు బుద్ధి చెబు తుందని ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి ప్రదాన కేంద్రంలో డెంగ్యూ కేసు నమోదు

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి మండల కేంద్రంలోని మోడల్ కాలనీలో 37ఏళ్ల యువతకి డెంగ్యూ కేసు నమోదు అయినట్లు దేవరాపల్లి పీహెచ్సీ వైద్యఅధికారిణి ఎస్.లలిత,శుక్రవారం తెలిపారు. ఒక్కసారిగా దేవరాపల్లి మండల కేంద్ర ప్రజలు అమ్మో దోమలంటూ వాపోతున్నారు. మండలకేంద్రంలో ఈ దోమలబెడద ఎక్కువగా ఉన్నట్లు ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. త్వరలోనే దోమలమందు స్ప్రేయింగ్ చేస్తామన్నారు. డాక్టర్ లలిత ఇంటింటి వైద్య పరీక్షలు నిర్వహించారు.

సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 24న 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' నిర్వహణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వినూత్న బోధన, స్వదేశీ పరిశోధన నేతృత్వంలోని పాఠ్యాంశాలతో 22 ఏళ్లుగా నడుస్తున్న సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రుషికొండ, గీతం పక్కన, విశాఖ పట్నంలోని స్కూల్ ఆవరణలో 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' అనే ప్రత్యేకమైన ఛారిటబుల్ పాప్ - అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ ప్రతి నిధులు చెప్పారు. ఈ ప్రత్యేకమైన ఉదారత కార్యక్రమం ఆదివారం ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటుం దన్నారు. సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు వారి ఇంటి దగ్గర నుంచి బంధువులు, స్నేహితుల దగ్గర నుంచి ఉపయోగించని, అనవసరమైన వస్తువులు, పుస్తకాలు, బొమ్మలు, మంచిగా ఉండే పాత బట్టలు, ఇతర ఉపయోగకరమైన వస్తువులను సేకరించి ఈ స్టోర్ లో పెడతారన్నారు. నిరుపేదలు ఎవరైనా సరే రుషికొండ, విశాఖపట్నం, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కు విచ్చేసి తమకు అవసరమైన వస్తువులను తీసుకెళ్లవచ్చునని చెప్పారు. మరిన్ని వివరాల కోసం https://www.silveroaks.co.in/ 9963980259/ 9985310069 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

25న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ఈ నెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో ఎం.ఉషారాణి శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశానికి శాఖ లవారీగా హాజరయ్యే అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరవ్వాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - చీడికాడ : విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని ఎంపీపీ కూరచా జయమ్మ అన్నారు మండల కేంద్రంలోని హైస్కూల్లో ఎంఈఓ బోంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోను విజయం సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రైతువిభాగం అధ్యక్షులు యర్ర అప్పారావు సర్పంచ్ గాలి సామలమ్మ తహసీల్దార్ బివి రాణి పరవాడ మహేష్ ఎంఈఓటు బివి రమణ పిడి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్‌ల మంజూరు ..లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మంజూరు చేసిన నూతన పెన్షన్ లు ఆయా కుటుంబాలకు ఆర్థిక చేయూత అని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. శుక్ర వారం ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాలంటీర్ వ్యవస్థ ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దనే పెన్షన్ పొందే అవకాశం కల్పించారన్నారు. ఈ పెన్షన్ సదుపాయంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక చేయూత కల్పించడం అదృష్టమన్నారు. దీంతో వారితో పాటు కుటుంబానికి ఆర్థిక భరోషా ఏర్పడినట్లయిందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందించే ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు నేడు సంతోషంగా ఉన్నాయన్నారు. మును పెన్నడూ లేని విధంగా అద్భుతమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సంక్షేమ పథకాలు పొందిన ఏ కుటుంబం మరచిపోదని, ప్రతిపక్ష పార్టీలు చేసే రాద్ధాంతాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు ఎన్నికలలో మరోమారు వైకాపా అధికారంలోకి రావడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు.

పీహెచ్‌సీలో డెంగ్యూ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర

విశాలాంధ్ర - గొలుగొండ : నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్నారని, దీన్ని నివారణలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. శుక్రవారం ఆయన గొలుగొండలో మాట్లాడుతూ ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు అధికం ఉన్నాయని చెప్పారు. పీహెచ్ సిల్లో డెంగ్యూ నిర్ధారణ కేంద్రాలు లేకపోవడం వల్ల ప్రజలు నర్సీపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతీ పిహెచ్ సిలో డెంగ్యూ నిర్ధారణ కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయడంతో పాటు డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, నాయకులు వాసం వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ దృష్టికి ఏఎల్.పురం సమస్యలు : సర్పంచ్ లోచల సుజాత

విశాలాంధ్ర - గొలుగొండ : మండల కేంద్రంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి దృష్టికి మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురం సమస్యలను నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెలు భాస్కర్ నాయుడు విజ్ఞప్తి మేరకు సర్పంచ్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత తీసుకువెళ్లారు ఎల్ పురం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణం అర్హులైన జగనన్న లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల మంజూరు గ్రామంలో ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ స్థలం అక్రమ గురికాకుండా ఆ స్థలములో వారపు సంత నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అలాగే స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణం గ్రామంలో ఉన్న 135 డ్వాక్రా గ్రూపులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు మహిళా సాధికార భవనం మంజూరు అదేవిధంగా సచివాలయంలో ఖాళీగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్ పోస్టులు రెండు వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్ట్ ఒకటి లైన్మెన్ పోస్టులు రెండు ఖాళీగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని శాశ్వత ప్రతి ప్రాతిపదిగిన పూర్తి చేయాలని సర్పంచ్ సుజాత కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్ పాల్గొన్నారు

సైకో జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి కోరుతూ విశాఖ బీచ్‌లో వినూత్న నిరసన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : భారత రాజ్యాంగాన్ని సజీవ సమాధి చేస్తున్న సైకో గ్యాంగ్ లీడర్ గా ఉన్న జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం విశాఖ ఆర్‌కె బీచ్ లో టీడీపీ రాష్ట్ర కార్య దర్శి లొడగల కృష్ణ ఆధ్వర్యంలో వినూత్న నిరసన జరిగింది. బీచ్ లో రాష్ట్రంలోరాజ్యాంగ విలువలు పాతర వేశారని నినాదిస్తూ పీక లోతు ఇసుకలో నిలిచి టిడిపి నేతలు నిరసన చేశారు.ఈ నిరసనలో నోడగల కృష్ణ, తమ్మినేని మోహన్‌లు చంద్రబాబు అరెస్టు వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకి వస్తారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబుకు అండగా మేము సైతం ఫ్ల కార్డ్ పట్టి నినాదాలు చేశారు. విశాఖ టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ వినూత్న నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర కుమార్, కుమార్ స్వామి, పసుపులేటి శ్రీనివాస్, కోనేటి సురేష్, ముక్కాశివ, సతీష్‌లు, ధనజీ, తాతినేని యర్రబోలు శ్రీను, పాల్గొన్నారు.

ఓపిఎస్ విధానంతోనే ఉద్యోగులకు జీవం : పిఆర్‌టియు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ఉద్యోగుల అంగీకార నిర్ణయానికి అవకాశం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయంతో సిపిఎస్‌కు బదులుగా జీపిఎస్ విధానాన్ని అమలు చేయడం ప్రభుత్వ అధికార యంత్రాంగానికి తగదని అల్లూరి సీతారామరాజు జిల్లా పిఆర్‌టియు కార్యదర్శి శెట్టి అప్పలరాజు, ఆ సంఘం మండల అధ్యక్షుడు కమ్మిడి లక్ష్మయ్య అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. సిపిఎస్ విధానం ద్వారా ఉద్యోగులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీను పరిగణలోకి తీసుకుని ఓపిఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎస్‌కు బదులుగా జీపిఎస్ అమలులోకి తెస్తున్న విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని వారన్నారు. ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జీపిఎస్ విధానానికి వ్యతిరేకిస్తూ ఓపి ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అప్పలరాజు, లక్ష్మయ్య కోరారు.

ఇంటి పన్ను వేయాలని వినతి

విశాలాంధ్ర - భీమిలి : ఇంటి పన్ను సమస్యలపై రెండో వార్డ్ సభ్యులతో పంచాయతీ సెక్రెటరీకి వినత పత్రం భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీలో సర్వేనెంబర్ 117/2లో కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్న వారికి ఇంటి పన్ను వెయ్యమని తాళ్లవలస పంచాయతీ సెక్రెటరీ రఘు కి రెండవ వార్డ్ నెంబర్ దంతులూరి సిద్ధార్థ వర్మ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ వర్మ మాట్లాడుతూగత రెండు రోజులు క్రితం గడప గడప కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెడ్డ పోరం బోకు స్థలములో సర్వే నెంబర్లు. 140,206/1, 200,180, 180/1, 2,190,184,140/1,217,190, 16,54,204,లో 8 నెలల క్రితంగా నిర్మించుకున్న 68 ఇండ్లకు ఇంటి పన్ను వెయ్యమని అధికారులకు చెప్పారని తెలిపారు. కానీ గత 20 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 117/2లో సుమారు 25 కుటుంబాలు నివసిస్తున్నాయని వారితో పాటు విళ్లకు కూడా ఇంటిపని వేయాలని నివసిస్తున్న కుటుంబాలతో కలిసి వినతి పత్రం పంచాయతీ సెక్రెటరీ రఘు కి వినత పత్రం అందజేశమన్నారు అదే విధంగా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోకి సోమవారం స్పందనలో అందజేస్తామన్నారు.ఈ ఈ కార్యక్రమంలో బర్నికాల. రామయ్యమ్మ, పళ్ళ. రమణమ్మ, గిన్ని. సూర్యకాంతం, బర్నకాల. గౌరీ, అలమండ. సింహాచలం, గిడిజాల. వరలక్ష్మి, బడే బంగారమ్మ, అరసవిల్లి కృష్ణమ్మ, పిట్ట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన : యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు జగన్

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం గొట్టిపల్లి హైస్కూల్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం చేపట్టి ఉపాధ్యా యులు పంచాయతీ నాయకులు స్వచ్ఛ భారత్ మిషన్ కింద స్వచ్ఛత పట్ల బాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కూడిన ప్రచారం వాడ వాడలా ర్యాలీ రూపంలో నినాదాలు ఇస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమం ను ఉద్దేశించి భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లా డుతూ "స్వచ్ఛ తా హి సేవ" అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ 150 వ జయంతి వేడుకలును పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపు మేరకు కోకో - కోలా, ఫౌండేషన్ వారితో కలిసి అక్షయ పాత్ర భారతదేశంలో లబ్ధిదారుల పాఠశాలల్లో స్వచ్ఛతా హి సేవని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, స్వచ్ఛ భారత్ మిషన్ ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని అంత్యోదయ నుండి సూర్యోదయ భావనకు ప్రతీ పథకంలో నే భాగంగా కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ళ లో దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మల విసర్జన మహ మ్మారి నుంచి విముక్తి చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరుకూ దేశ వ్యాప్తంగా నిర్వ హించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా జగదీశ్వరావు కార్యదర్శి సురేష్ బాబు ప్రధానోపాధ్యాయుడు సన్యాసిరావు భీమిలి నియోజక వర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్, 1వ వార్డు మెంబర్ నాగరాజు - ఉపాధ్యాయులు విద్యార్థులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

74వ రాష్ట్ర భాష హిందీ దివస్ పక్షోత్సవాలు

విశాలాంధ్ర - భీమిలి : 74వ రాష్ట్ర భాష హిందీ దివస్ పక్షోత్సవాలు లో భాగం గా 9వ రోజు జీ వీ యం సీ 2వ వార్డు ప్రాథమికోన్నత పాఠశాల (శ్రీమతి. ఝాన్సీ లక్ష్మీ ప్రాథమికోన్నత పాఠశాల,) భీమునిపట్టణం ప్రాంగణములో ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి. ఎన్. జయసుధ గారి అధ్యక్షతన ఈ హిందీ దివస్ కార్యక్రమాన్ని అతి ఘనంగా నిర్వహించడమైనది. ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు. శ్రీ గంటా నూకరాజు గారు గౌరవాధ్యక్షులు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి, భీమునిపట్టణం. అదే విధంగా విశిష్ఠ అతిథిగా ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు విశ్రాంత ప్రిన్సిపాల్ గారైన కాశ్య. సూర్య రామకృష్ణ గారు పాల్గొన్నారు. తొలుత మన జాతిపిత మరియు దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై వ్యవస్థాపక అధ్యక్షులైన మహాత్మా గాంధీ జీ చిత్ర పటానికి ముఖ్య అతిథి అయిన శ్రీ గంటా నూక రాజు గారు మరియు సభాధ్యాక్షత వహించిన శ్రీమతి. ఎన్. జయసుధ గారు పూలమాలను అలంకరింపజేసి, యావన్మంది ఉపాధ్యాయ సిబ్బంది తో సహా అతి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు మరియు హిందీ మాద్యామాలల్లో వ్యాస రచన పోటీలు " రాష్ట్ర భాష హిందీ నేర్చుకో వల్సిన ఆవశ్యకత " అనే అంశం పై నిర్వర్తించడమైనది. ఆ తరువాత హిందీభాష నేర్చుకొనుట వలన కలుగు లాభాలు అనే అంశం పై వక్తృత్వపు పోటీలు జరిపించడమైనది. ఈ సమావేశానికి తొలుత సభా వేదిక మీదకి ఆహుతులను పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలైన శ్రీమతి. బి.యస్. శ్రీగౌరి స్వాగతోపన్యాసం చేసారు. ముఖ్య అతిథి అయిన శ్రీ గంటా నూక రాజు గారు ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్ లో 151 ఎ అధికరణములో జాతీయ భాష హిందీ దివస్ పక్షోత్సవాలను ప్రతీ సంవత్సరము సెప్టెంబరు 14వ తేదీ నుండీ 29 తేదీ వరకు జరుపుకోవాలని నిర్దేశించడ మైనది. 1949 సెప్టెంబరు 14వ తేదీన అప్పటి ప్రధాన మంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు ప్రారంభించారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులైన కే.ఎస్.ఆర్ కృష్ణా రావ్ ప్రసంగిస్తూ జాతీయ భాష హిందీ నేర్చుకొనుట ద్వారా అనేక ప్రయోజనాలు చేకూ రుతాయని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బ్యాంకింగు, రైల్వేలు, రక్షణ దళాలు లో హిందీ నేర్చుకున్న వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి ఎన్. జయసుధ గారు మాట్లాడుతూ హిందీ తేలికైన భాష, మృదు మధురమైన భాష అని తెలిపారు. హిందీ నేర్చుకొనుట వల్ల దేశంలో అనేక ఉద్యోగ అవకాశాలు పొంద వచ్చును. ఈ నాటి పోటీలలో విజేతలుగా నెగ్గిన వారికి ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ప్రతీ అంశంలోను ఉభయ భాషలలోను బహుమతులు 29-09-2023వ తేదీన ముఖ్య అతిథి, విశిష్ఠ అతిథి, గౌరవ అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేయబడును.